జయశంకర్ ఆశయసాధనకు కృషిచేయాలి

భువనగిరి : పట్టణ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ జడల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, ఏవీ కిరణ్ కుమార్, కిష్టయ్య, రాజు, ఎక్బాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో..

విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి, మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్, బాలరాజ్, గిరిధరచారి, రఘునాద్, గోవర్థనచారి, సురేష్‌చారి, శ్రీనివాస్‌చారి, నరేష్, నాగరాజు పాల్గొన్నారు.

భువనగిరి టౌన్ : పట్టణంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వడ్రంగి పారిశ్రామిక, విశ్వకర్మ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ మెంబర్ తంగళ్లపల్లి రవికుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ కుందార కృష్ణచారి, అధ్యక్షుడు వడ్లకొండ ఉపేంద్ర చారి, చిన్నోజు బ్రహ్మచారి, మోజు ప్రతాప్ చారి, కూరెల్ల సుదర్శన్, నరసింహ చారి, చక్రపాణి, నాగార్జున చారి, బాలాచారి, నాగ చారి, సత్యనారాయణ, పెంటా చారి పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించార. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం రామన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రాఘవరెడ్డి, తహసీల్దార్ లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, ప్రిన్సిపల్ బి.సంజీవ, ఎంపీఓ అంజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్లు గాలయ్య, సంజీవరెడ్డి, సిరిగిరెడ్డి మల్లారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి విద్యాలయంలో కరస్పాండెంట్ తౌర్ర విష్ణు



భువనగిరి : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



రామన్నపేట : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీరేశం



భూదాన్‌పోచంపల్లి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో..

పేద విద్యార్థులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ వి. రవికుమార్, ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఏపీఓ బొడిగె రమేష్, ప్రిన్సిపాల్ నర్సయ్య పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జయశంకర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రాజా త్రివిక్రమ్,సూపరిండెంట్ జ్ఞాన ప్రకాష్ రెడ్డి, పీఆర్ ఏఈ చక్రధర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేకాధికారి పి.యాదయ్య, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, బీసీ సంఘం జిల్లా నాయకుడు కలిమెల నర్సయ్య, విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల నరేష్, స్థానిక జడ్పీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు టి.గోపాల్‌రెడ్డి, జయశంకర్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ రవూఫ్‌అలీ, జంగ శ్రీను, బయ్యని పిచ్చయ్య, గజ్జి మల్లేష్, విష్ణుమూర్తి, పంజాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో...

స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో స్వర్ణకారుల సంఘం పట్టణ అధ్యక్షుడు వెంకటాచారి,



మోత్కూరు : మున్సిపల్ కార్యాలయంలో..

ప్రధాన కార్యదర్శి జయప్రసాద్, సజ్జనం మనోహర్, వేణు, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు రమేష్, పత్యనందం, పారిజాత, గణేష్, నారాయణ, ఎం విజయలక్ష్మి, బాలరాజు, రమాదేవి, ప్రభ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అడ్డగూడూరు : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణ అన్నారు. మంగళవారం మండలపరిషత్ కార్యాలయంలో ప్రొఫెస్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రేమలత, సూపరింటెండెంట్ దేవేందర్ రావు, స్వామి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంతో పాటు మండలంలోని నాగారంలో మంగళవారం తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ల నాగార్జున, సలీం, వంగాలి శ్రీనివాస్, బర్ల కృష్ణ, కలీం, పావురాల శ్రీనివాస్, సాదక్, మహేష్, శివ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు సిరికొండ నర్సింహారావు, ఉపాధ్యాయులు అచ్చయ్య, రాధారాణి, బ్రహ్మచారి, అనిత, సోమిరెడ్డి, జానకిరాములు, కమలాదేవి, రమాదేవి, నీలబాయ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని



ఆలేరు రూరల్: జయశంకర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న మున్సిపల్ కమిషనర్, సిబ్బంది

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో కళాశాల ప్రిన్సిపాల్ మాతేశ్వరి, ముత్యాలు, మాధవీ, లక్ష్మినర్సింహ, భాస్కర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మున్సిపల్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్, మేనేజర్ లింగయ్య, కౌన్సిలర్లు బండమీది మల్లేష్, కొరగోని లింగస్వామి, ఆలె నాగరాజు, కాసర్ల మంజులశ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో...

మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆయన విగ్రహానికి సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుండాల : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జలకుమారి, ఏఆర్ఐ నరేష్, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ఎం .డి.షర్ఫోద్దిన్, ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయులు బాలరాజు, రవి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం ఆచార్య జయశంకర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.లక్ష్మి, కౌన్సిలర్ బేతి రా ములు, రవి, యాదగిరి, జైనుద్దీన్, వెంకటేష్ పాల్గొన్నారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 10, 11తేదీల్లో భువనగిరి పట్టణం నిర్వహించనున్న ఆవాజ్ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్ మీరా చౌదరి పిలుపునిచ్చారు. భువనగిరి పట్టణంలో మంగళవారం ఆవాజ్ ప్రజా సంఘాల జిల్లా కమిటీల సంయుక్త సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టు వివేకానంద, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, ఎండి సలీం, వనం రాజు, ఎండీ సోహేల్, సాజిద్, ఎండీ రియాజ్, ఆవాజ్ నాయకులు ముక్తార్ హుస్సేన్, ఎండీ జహీర్, అబ్దుల్ రెహమాన్, ఎండీ మక్బూల్, ఎండీ రషీద్, ఎండీ షాబుద్దీన్, ఎండీ అఫ్జల్, బుర్హాన్ పాల్గొన్నారు.

30 పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయాలని ధర్నా

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి, పోస్టుమార్టం కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, జిల్లా నాయకులు కలిమెల నర్సింహ, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్యగిరి, బత్తిని ప్రవీణ్, మర్రి ఆనందం, గంజి రాములు, గుజ్జూరు భిక్షపతి, కోమటి లక్ష్మణ్, నాగప్ప, రాజు, కిరణ్, సతీష్, చిన్ని పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

యాదగిరిగుట్ట: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ రవికుమార్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని ఆటో కార్మికులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్సై రాజు, కా నిస్టేబుల్స్ శ్రీనివాస్‌రెడ్డి, సలీం, అశోక్, నరేష్, శ్రీధర్‌రెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

గుజరాత్, రాజస్థాన్ వ్యాపారులపై కమిషనర్‌కు ఫిర్యాదు

మోత్కూరు: మున్సిపల్ కేంద్రంలో గుజరాత్, రాజస్థాన్‌కు చెందిన మొబైల్ షాపు నిర్వాహకులు పలు రకాల మోసాలకు పాల్పడుతున్నారని మోత్కూరు మొబైల్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌కు ఫిర్యాదు చేశారు. నాణ్యత లేని వస్తువులు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. మొబైల్ యూనియన్ ఒప్పందానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మొబైల్ యూనియన్ అధ్యక్షుడు రచ్చ పాండు, సభ్యులు నర్సిరెడ్డి, ఆది సంపత్, కాటం నాగరాజు తదితరులున్నారు.

స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగస్వాములు కావాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

బీబీనగర్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో నిర్వహించిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం కొమ్మిడి లింగారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి, రామాంజనేయులుగౌడ్, సత్తిరెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆంజనేయులు, బాలకృష్ణగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, అచ్చయ్యగౌడ్, శ్రీకాంత్, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

రామన్నపేట : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం రామన్నపేటలో నిర్వహించిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన పలువురికి మంజూరైన కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. అయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేక అధికారి రాఘవరెడ్డి, తహసీల్దార్ సి.లాల్‌బహదూర్, ఎంపీడీఓ యాకుబ్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, సీనియర్ అసిస్టెంట్‌లు గాలయ్య,



బీబీనగర్ : మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ అంజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, ప్రభాకర్, జగన్మోహన్, గుత్తా నర్సిరెడ్డి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, శిరీషాపృథ్వీరాజ్, అప్పం లక్ష్మీనర్సు, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం):) మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజారామ్, ఎంపీడీఓ రాములునాయక్, వైద్యాధికారి వంశీకృష్ణ, ఎంపీఓ పద్మావతి, ఏపీఓ బొడిగె రమేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామంలో మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ రవూఫ్‌అలీ పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని నర్సాపురం గ్రామంలో మంగళ వారం స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. డీఎల్‌పీఓ శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీఓ కిషన్, కార్యదర్శి లక్ష్మణ్, గణేష్ పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : మండలవ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ దినాకర్, శ్రీనివాస్, అనిల్ కుమార్, మమత పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని గోకారంలో మంగళవారం స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాథం , వెటర్నరీ డాక్టర్ రేఖ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వర్, కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలవ్యాప్తంగా మంగళవారం స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్, ఎంపీడీఓ జ్యోతి, మిషన్ భగీరథ ఏఈ సుప్రియా, ఎంపీఓ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎస్సీ డిక్లరేషన్ ప్రకారం నిధులు కేటాయించాలి

చౌటుప్పల్ : ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ ప్రకారంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నకిరేకంటి మొగులయ్య, దూడల భిక్షంగౌడ్, ఉబ్బు భిక్షపతి, గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, కట్ట కృష్ణ, గౌతం, సురేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: ఎస్సీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బైరపాక స్వామి, హరికృష్ణ, రవీందర్, ఎల్లేష్, నాగరాజు పాల్గొన్నారు.

భువనగిరి రూరల్ : కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు చేవెళ్ల ఎస్సీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ దేవేందర్, ం కోటేశ్, చందమహేందర్ గుప్తా, భిక్షపతి, టౌన్ ప్రెసిడెంట్ రత్నపురం బలరాం, చిరుక సురేష్ రెడి పాల్గొన్నారు.



చౌటుప్పల్ : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

గుండాల : ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్‌భాస్కర్‌రెడ్డి, టి.మధు, ఆవుల సాయితేజ, శ్రీకాంత్, సురేందర్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల సభలో హామీ ఇచ్చిన ప్రకారం ఎస్సీ డిక్లరేషన్‌కు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకు వెంకటేశం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సైదిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, డబ్బీకార్ సాహేశ్, గంజి బస్వలింగం, గణేశ్, గొలనుకొండ ప్రభాకర్, మూటపురం రవి, బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజా గాయకుడు గద్దర్‌కు ఘన నివాళి

భువనగిరిటౌన్ : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన పోరాట యోధుడు గద్దర్ అని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు రామచంద్రయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, తంగెళ్లపల్లి రవి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గద్దర్ అభిమానులు, ప్రజా సంఘాల నాయకులు కొడారి వెంకటేష్, బర్రె సుదర్శన్, గోద వెంకటేశ్వర్లు,ఎండి జలీల్, సలావుద్దీన్, కై రంకొండ వెంకటేష్, భాస్కర్ నాయక్, శివలింగం, చంద్రశేఖర్, కొత్త బాలరాజు, శ్రీనివాస్,పల్లెర్ల వెంకటేష్ ,గుమిడెల్లి రమేష్ , మహంకాళి సురేష్, కుంచం రాజు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : ఆలేరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మంగళవారం సీపీఐ, ఐఎఫ్‌టీయు, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గద్దర్ ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెక్క వెంకటేష్,



భువనగిరిటౌన్ : గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఆర్.జనార్దన్, తుంగ కుమార్, భిక్షపతి, చంద్రశేఖర్, సుదర్శన్, అడవయ్య, స్వామి, శ్రీనివాస్, బీరయ్య, వెంకటేష్, నీలయ్య పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సంఘాల మండల అధ్యక్షుడు హిమాలియన్ ఆధ్వర్యంలో గద్దర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అంజనేయులు, మందుగుల బాలకృష్ణ, జక్కిడి చంద్రారెడ్డి, యాదయ్య, లింగస్వామి, మంచాల కష్ణయ్య, మహేశ్వరం విఘ్నేశ్వర్, యాదగిరి, ఎల్లయ్య, కోడూరి బీరయ్య పాల్గొన్నారు.

తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి గాయాలు

రాజాపేట: తాటిచెట్టు పైనుంచి పడి గీతకార్మికుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన రాజాపేట మండలం నెమిల గ్రామంలో జరిగింది. నెమిల గ్రామానికి చెందిన గీత కార్మికుడు బత్తిని మధుగౌడ్ రోజుమాదిరిగానే సోమవారం సాయంత్రం గ్రామ పరిధిలో తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడిపోయాడు. దీంతో అతడి కాలుకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం అతడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరం

భువనగిరిటౌన్ : తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమని జిల్లా సంక్షేమ అధికారిణి కేవి కృష్ణవేణి అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని హుస్సెనాబాద్‌లో తల్లిపాల వారోత్సవాలపై నిర్వహించి అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో భువనగిరి సీడీపీవో శాంగటి శైలజ, సూపర్‌వైజ ర్ పద్మ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో మంగళవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ వి.వెంకటరమణ, ఏసీడీపీఓ సమీరామీర్జా, హేమలత, బాలమణి మంజుల, సావిత్రి, సుజాత పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

వలిగొండ : యువత మత్తు పదార్థాలకు బానిస కావొద్దని ఎస్సై మహేందర్ లాల్ అన్నారు. మంగళవారం మండలంలోని లోతుకుంట మోడల్ పాఠశాలలో పోలీస్‌శాఖ, ఎస్ఎఫ్ఎస్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఎస్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత, మండల కార్యదర్శి వేముల నాగరాజు, సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, బొడ్డుపల్లి వెంకటేష్, కవిడె సురేష్, ఈర్ల రాహుల్, బుగ్గ ఉదయ్, నరేందర్, ఎండీ ఫర్దిన్, శృతి, ఫాతిమా, లింగస్వామి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మెహర్‌నగర్‌లో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ శ్రీను, రాజశేఖర్, వినోద్‌కుమార్, వెంకటేశ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

మోటకొండూర్: సైబర్ నేరాలపై అవగాహన అవసరమని ఏఎస్సై మల్లేష్ అన్నారు. మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ వెంకటేష్, పరుశరాములు, ముత్తయ్య, రాజు, ఉపేందర్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో షీ టీమ్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రగ్స్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ కానిస్టేబుల్ ప్రియాంక, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్, భైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, విశ్వరూపం, మల్లేష్, రాజశేఖరెడ్డి, ఫరూక్, సుధారాణి అందాలు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

బీజేపీ మండల కార్యదర్శిగా మచ్చ శంకర్ గౌడ్

భువనగిరి రూరల్ : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మచ్చ శంకర్ గౌడ్‌ను బీజేపీ మండల కార్యదర్శిగా నియమిస్తూ మండల అధ్యక్షుడు చిర్క సురేష్ రెడ్డి మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగు వినోద్ కుమార్, మాటూరి అనీల్ గౌడ్, బొబ్బల నరేందర్ రెడ్డి, కట్కూరి కార్తీక్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో శంకరానందా స్వామిజీ, రాఘవేంద్ర ఫంక్షన్‌హాల్ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ఎస్ఐ జగన్ ప్రారంభించారు.

సీసీ కెమెరాల పరిశీలన

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో గత వారం రోజుల నుంచి జరుగుతున్న దొంగతనాలు పోలీసులకు సవాల్‌గా మారాయి. దీంతో దొంగలను పట్టుకునే ప్రయత్నంలో పోలీసులు ప్రయత్నాలను ముమ్మరం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని హోటళ్లు , ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. త్వరలోనే దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకుంటామని ఎస్ఐ ఎస్. కృష్ణయ్య తెలిపారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

రామన్నపేట : సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు జాకటి యాకయ్య అన్నారు. మంగళవారం మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాకార్యదర్శి కంచి రవికుమార్, సిలువేరు అనిల్‌కుమార్, పల్లె మోహన్‌రెడ్డి, త్రివేణిప్రసాద్ పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ

భువనగిరిటౌన్ : మున్సిపాలిటీ టౌన్‌ప్లానింగ్ అధికారిగా రాణి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ టీపీఓగా విధులు నిర్వహించిన కృష్ణవేణి జీహెచ్ఎంసీకి బదిలీపై వెళ్లారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి

ఆత్మకూరు(ఎం): విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందిన సంఘటన మండలంలోని పుల్లాయిగూడెంలో మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రైతు బత్తిని లింగయ్యకు చెందిన పాడి గేదెను తన వ్యవసాయ భూమి వద్ద మేపుతుండగా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెకు తగిలడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. బాధిత రైతు ఫిర్యాదు మేరకు ఆర్ఐ వై. మల్లిఖార్జునరావు పంచనమా నిర్వహించారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే తన పాడి గేదె మృతి చెందినట్లు రైతు లింగయ్య ఆరోపించారు.

పోలీసులపై చర్య తీసుకోవాలి

మోత్కూరు : దొంగతనం కేసులో దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్య తీసుకోవాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ జిల్లా కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ మంగళవారం కలెక్టర్ హన్మంతు కే జెండగేకు వినతి పత్రం అందజేశారు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాల వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఎలుకల మందు కలిపిన బియ్యం తిని నాటు కోళ్ల మృతి

భువనగిరి క్రైమ్ : ఎలుకల మందు తిని 15 నాటు కోళ్లు మృతిచెందిన సంఘటన మండలంలోని ఆకుతోటబావి తండాలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. తండాకు చెందిన కేతావత్ రవి చేపల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల 20 నాటుకోళ్లు కొనుగోలు చేసి పెంచుకుంటున్నాడు. రవి ఇంటి పక్కన గల కేతావత్ రాములుకు చెందిన వరిపొలం గట్టు మీద బియ్యంలో ఎలుకల మందు కలిపి చల్లారు. రవి చెందిన నాటు కోళ్లు ఎలుకలు మందు కలిపిన బియ్యం తిని అక్కడికక్కడే మృతిచెందాయి. బాధితుడు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వగా మృతి చెందిన నాటుకోళ్లకు పంచనామా నిర్వహించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు.

క్లుప్తంగా

సీఎం రేవంత్ రెడ్డికి వినతి

ఆత్మకూరు(ఎం): అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డిని ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి చెందిన ఎన్నారై తుమ్మల శ్రీకాంత్ రెడ్డి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఈ ప్రాంత సమస్యలను పరిష్కరించాలని సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా చేయాలి

యాదగిరిగుట్ట (తుర్కపల్లి) : గంధమల్ల చెరువును రిజర్వాయర్ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ అన్నారు. తుర్కపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గంధమల్ల చెరువును రిజర్వాయర్‌గా మారుస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఇచ్చిన హామీని తాము స్వాగతిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య, మాజీ మండల కార్యదర్శి కలకుంట్ల సత్యనారాయణ, సత్తయ్య, జిన్న రజిత, గుగులోతు పక్కిరా, వల్లపు భగవంతు, పెద్దులు, నాగారం అంజయ్య, రుద్రు పాండు, దాసరి బాలయ్య, స్వరూప, గుజ్జుక మహిపాల్, బత్తుల కుమార స్వామి పాల్గొన్నారు.

పీహెచ్‌సీల తనిఖీ

భువనగిరి రూరల్, వలిగొండ: భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మనోహర్‌రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, వైద్య సేవలపై ఆరా తీశారు. ఆయన వెంట జిల్లా టీకాల అధికారి డాక్టర్ రామకృష్ణ, జిల్లా మాస్ మీడియా అధికారి మధుసూదన్ రెడ్డి, సాయి రెడ్డి, సత్యనారాయణ, సత్యవతి, ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కొండా మురళిమోహన్ ఉన్నారు. అదేవిధంగా వలిగొండలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట వైద్యాధికారులు డాక్టర్ రామకృష్ణ, మధుసూదన్ రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ఉన్నారు.

హామీలు అమలు చేయాలి

రామన్నపేట : ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రాంతీయ నాయకుడు జక్కుల యాదగిరి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు గడ్డం సదానందం అన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరుతూ మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అనంతోజు నర్సింహాచారి, నాంపల్లి శ్రీను, దూదిమెట్ల అశోక్, పావురాల సీలమ్మ నర్సింహ పాల్గొన్నారు.

కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడాలి

భువనగిరిటౌన్: కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు విడనాడి, వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని కాపాడేందుకు చర్యలు చేపట్టాలని రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలో నిర్వహించిన రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయ రంగానికి నిధులు పెంచాలని, కనీస మద్దతు ధరల చట్టం చేయాలన్నారు. ఎరువుల సబ్సిడీకి కోత విధించడాన్ని ఆపాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలన్నారు. పరిశోధన రంగాన్ని కార్పొరేట్ విత్తన కంపెనీలకు అప్పగించొద్దని డిమాండ్ చేశారు. సమావేశంలో మంగ నర్సింహులు, బూరుగు కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, పొట్ట శ్రీను, బబ్బూరు పోశెట్టి, గన్నెబోయిన విజయ భాస్కర్ పాల్గొన్నారు.


పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరు మార్చొద్దు

భువనగిరి: పొట్టి శ్రీరాముల తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చొద్దని ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ కార్యదర్శి అర్థం లక్ష్మయ్య అన్నారు. మంగళవారం స్థానిక హన్మాన్‌వాడలోని వాసవీ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహాసభ జిల్లా అధ్యక్షుడు మల్లగారి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్‌కుమార్, మార్త వెంకటేశం, జగిని మధుసూదన్, చీకటిమళ్ల వెంకటేశ్వర్లు, నాగభూషణం పాల్గొన్నారు.

అన్నదమ్ములకు ఏఈఈ ఉద్యోగాలు



బాలరాజు



నవీన్

రామన్నపేట: మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన బోడ కృష్ణయ్య, కళమ్మల కుమారులు బోడ బాలరాజు, బోడ నవీన్‌లు ఈనెల 3న టీజీపీఎస్సీ ప్రకటించిన ఫలితాల్లో రోడ్డు భవనాల శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈఈ) ఉద్యోగాలు సాధించారు. ఇద్దరు అన్నదమ్ములు ఒకేసారి గెజిటెడ్ ఉద్యోగాలు సాధించి యువతకు ఆదర్శంగా నిలిచారని గ్రామస్తులు వీరిని అభినందించారు.

వివేకానందుడి జీవితచరిత్ర పుస్తకాల పంపిణీ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు యజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వివేకానందుడి జీవితచరిత్ర పుస్తకాల పంపిణీ చేశారు. అనంతరం పద్మశ్రీ పురస్కారగ్రహీత డాక్టర్ కూరెళ్ల విఠలాచార్యను యజ్ఞ ఫౌండేషన్ సభ్యులు కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టి.సురేందర్‌రెడ్డి, పాలెం వెంకటేష్, అరుణ్‌సాగర్, మహేందర్, బడుగు హరినాథ్, సాయిరాజ్ పాల్గొన్నారు.